# మరి, ఇప్పుడు?

* శ్రీ దివాకరుణి వెంకటేశ్వర్లు *

★

తను ఎప్పుడో మామగారిని తిప్పలు పెట్టిన తిప్పలు ఒక్కసారిగా, తన తలలో చక్రం లాగా గిఱ్ఱున తిరగటం మొదలు పెట్టినాయి. తను నవ్విన నవ్వులూ, ఆ మామగారి విచారం, ఒక్కసారిగా స్ఫురణకు వచ్చినాయి. దిద్దే పరీక్ష పత్రాలను అక్కణ్ణే వదలి, ఫస్టు ఫారం చదివే తన మూడో కుఱ్ఱాడిని పిలిచి, దిద్దిన పేపర్లను వేసి తను కూడిన కూడికలు సరిగ్గా వున్నయ్యో లేదో చూడమని బయలు దేరాడు...ఎక్కడికి? ఎందుకు?

తను యిప్పుడు కూతురికి పెళ్లి చేయాలి. ఉద్యోగం గొప్పది కాదు. సమ్మెలు చేస్తే వుద్యోగాలు తీసేస్తామంటున్నారు! జీతాలు తక్కువ...వాటిని ఇహ పెంచరు...గంపెడు సంసారంగలవాళ్ల యిబ్బందులు యింతా అంతా కాదు. మంచిరోజని రేపు సంబంధాల కోసమని బయలు దేరదామనుకుంటే, దిద్దాల్సిన పేపర్లు చాలా మిగిలిపోతాయ్ — పెద్దమాస్టరుగారు నానా చీవాట్లు వేయగల్రు!

అలా రోడ్డుమీదనుంచి వెళ్తూంటే "నాలుగునెల్ల నుంచీ, కాలుకి బలపాలు కట్టుకు తిరుగుతున్నారు. ఒక్క పిల్లకు పెళ్లి చేయలేక పోయినారు. మీ బడిలో చదివే కుఱ్ఱ సంటడు ఎవడూ లేడూ!" అంటున్నదా తన భార్య?

చుట్టపక్కాలు వచ్చి, "సంబంధాలే దొరకలే? అసలు ప్రయత్నంచేశావా? పిల్ల పెళ్లిచేయవా, ఏటి? నిక్షేపంలాగా, అంత మందికి పెళ్ళవుతోందే! మన మొహానేనా చుక్క పొడవంది? ఇలా, ఎదుగుతూన్న పిల్లని వుంచుకోటం బాగోదు! ఆడ పిల్లల్ని పెంచటం; మనకి మాత్రం కష్టం కాదా? రేపు, మరో పిల్లకోసం మళ్లా బయద్దేరాలి!" అంటున్నారు. వాళ్ళకేం తెల్సు, కష్టాలు! ఆస్తులు లేవు; సంపాయించేందుక్కా గొప్ప గొప్ప పనులు కాదు; జీతాలలో అప్పులు చేయకుండా వుంటే చాల్ను! కట్నాలు బోలెడు పోయాలె!

"ఎందుకు యీ సంఘం నవ్వుతూంది! పిల్లకు పెళ్లిచేయలేక పోయాననే! పాడు వుద్దేశ్యాలు! నా పిల్లను నే భద్రంగా కాపాకుంటాను.

"నాకు సరయిన జీతంలేదు. ఈ జీతానికి తగ్గట్టు జీవిస్తూ మిగుల్చుకుందామనుకుంటుంటే, "లోభి" అంటున్నారు! ఈ బట్టలకంటె, సరైన బట్టలు యెలా వస్తాయి! కొందరు జీతంచాలక సమ్మెచేస్తే, వాళ్ళని పనులనుండి తొలగించారు. ఎలాగయినా, నిరుద్యోగ సమస్యను తీర్చగలిగారా? నేనూ ఇప్పుడు నా కీ జీతం చాలదంటే, నా పనీ యింతేగా! చాలీ చాలని జీతాలు; సమ్మె అంటే, బేడీలు!"

"వింటున్నా రా! వింటున్నారా ఆ గుస—గుసలు? నా జీతభత్యాల ననుసరించి, పిల్లకు పెళ్లి చేయకుండా వుంటే, "పిల్లకు పెళ్లి చేయడు గాబోల్ను! అచ్చోసిన అంబోతుని వదలినట్లు..." అంటున్నాడు.

"ఈ పరిస్థితుల్లో, సామాన్య కుటుంబీకుడికి కలిగే సహజ కష్టాలకు బాధ్యులు వాళ్లని పోషించాల్సిన బాధ్యత తమమీద వేసుకున్న ప్రభుత్వానిదే కదూ!" ఇలా దొంతర్లు—దొంతర్లుగా, అతని భావాలు పేరుకుని పోతున్నై.

రోజులు గడిచిపోతున్నాయి. కాని, పెళ్లిమాత్రం కాలేదు. తను, యీసంఘాన్ని ఎదుర్కోలేదు. ఇట్టి పరిస్థితులు, ప్రతి కుటుంబీకుడికీ వున్నాయి. అందరం యిలాంటి సాంఘిక పరిస్థితుల్లో ఏకం కాకపోతే, ప్రయోజనం శూన్యం...కాని, వెరచి పోతున్నారు. సంఘాన్ని యింకా కుళ్ళబెట్టి, దానిచుట్టూ నుసములులాగా చేరి, దాని వెధవ వాసనను చవిచూస్తున్నారు.

మాష్టరుగారు మాత్రం ఆత్మహత్య చేసుకున్నారు. సంఘం యింకా తన బొజ్జని పెంచుతోంది! మరి ఇప్పుడూ!!!

———

స్విట్జర్లండ్ లో ఒక కంపెనీవారు. అగ్నికి ఆహుతిగాని కలపను తయారు చేశారు. ఈ కలపను కొన్ని లవణాలతో తయారుచేసిన రసాయనం పూత వుంటుంది. అగ్ని అంటుకొంటే ఆ రసాయనం కరిగి పోయి నిప్పువల్ల కలపదెబ్బ తినకుండా, అంటుకోకుండా కాపాడుతుంది.



గర్భస్రావం

పెద్ద జ్వరము ప్రసవముతరువాత కేశములు ఎటుల రాలిపోవునో అటులనే గర్భస్రావము వెనుక గూడ రాలిపోవును. కొద్దిజబ్బు చేసిన తరువాతకూడ జుట్టు రాలిపోవును. జబ్బుతో దిగులు ప్రారంభించిన ఎక్కువగా రాలిపోవును. కొన్ని విపరీత పరిస్థితులలో అమితముగా రాలిపోవును. ఏవిధమైన కారణముతో రాలిపోవుచున్నను, కేశవర్ధినితో అట్లు రాలుట మాన్పుకొనుడు. జుట్టురాలుట హానికరమైనది, కాని అది తప్పని విధికాదు. ఎందువల్లననగా దానిని నివారించుటకు కేశవర్ధిని కలదు. జబ్బు సమయములో కేశవర్ధినితో మీ జుట్టును రాలకుండ రక్షించుకొనుడు.

కేశవర్ధిని

యిప్పుడే కేశవర్ధిని తీసుకొని మీ శిరోజములను జాగ్రత్తపర్చుకొని సౌందర్యమును పొందుడు.

కేశవర్ధిని అ.14. కేశవర్ధినిషాంపో అ.14.

పోస్టేజి ప్యాకింగ్ వేరు.

వర్తకులందరియొద్ద దొరకును, లేక

సౌత్ ఇండియా కెమికల్స్,

ఆర్. ఎస్. పురం, : : కోయంబత్తూరు